తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, నవంబర్ 12, 2025 | సంపుటి-1 సంచిక-330 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily




## పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

2




## నిద్రావస్థలో భద్రతా విభాగం!

- పరిశ్రమల్లో ప్రమాదాలపై చర్యలేవి ?
- నిత్యకృత్యమవుతున్న ప్రమాదాలు
- కానరాని నిబంధనలు... పట్టించుకోని యాజమాన్యాలు

4




# వెంచర్ల వేటులో.. చెరువులు మాయం!

3

- ఇరిగేషన్ వనరులను మింగుతున్న రియల్టర్లు
- తెరవెనుక అధికారుల తంత్రాంగం
- రోజురోజుకూ రెచ్చిపోతున్న అక్రమార్కులు
- చక్రం తిప్పుతున్న డీఈ స్థాయి అధికారి
- హైడ్రా తరహా వ్యవస్థ రావాలంటున్న ప్రజలు

### మెదక్ జిల్లాలో కాల్వలు, కుంటలు కనుమరుగు

మెదక్ జిల్లాలో కాకతీయుల కాలంలో ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన చెరువులు, కుంటలు కబ్జాదారుల చేతుల్లో ఆనవాళ్లు కోల్పోతున్నాయి. నాడు ప్రజల భవిష్యతును దృష్టిలో ఉంచుకుని నిర్మించిన జలవనరులు ఆక్రమణకు గురవుతున్నాయి. అక్రమార్కుల స్వార్థానికి కనుమరుగవుతున్నాయి. అయితే కబ్జా చేస్తున్న వారిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉండడం గమనార్హం. హైదరాబాదులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమణకు గురైతే.. ఇక్కడ మాత్రం చెరువులు, కుంటలే మాయమవుతున్నాయి. దీంతో భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో ఒకప్పుడు జలవనరులతో కళకళలాడేది. నిండుకుండలా ఉండి రైతులకు తాగు, సాగునీరు ఇచ్చేవి. మరోవైపు కాల్వలు, కుంటాలను సైతం అక్రమార్కులు వదలడం లేదు. మెదక్ జిల్లా కేంద్రంలోని చెరువులలో పాటు హైదరాబాద్ సమీపంలో ఉన్న నర్సాపూర్, మనోహరబాద్, తూప్రాన్ ,శివ్వంపేట, రామయంపేట , చేగుంట, వెల్దుర్తి, మాసాయిపేట ప్రాంతాల్లో రియల్ వ్యాపారులు చేరువులు, కుంటలను కబ్జా చేసి తమ వెంచర్లల్లో కలిపేసుకున్నారు. ఇదంతా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు తెలిసినా మామూళ్లకు అలవాటుపడి కళ్ళున్న కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ తరహాలోనే ఇక్కడా హైడ్రా వంటి వ్యవస్థను తేవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు

(మెదక్ ప్రతినిధి-సిరి న్యూస్)

వివరాలు 3లో



9

## వెల్దుర్తి - మెదక్ రోడ్డు నరకానికి బోర్డు

- గోతులు మొన తేలిన రాళ్లతో అధ్వానం

## రాజీ మార్గమే.. రాజ మార్గం

- జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్త!

- నకిలీ విత్తనాలతో ఎండిన పంటలు
- సిరి కథనానికి కదిలిన యంత్రాంగం







గుర్తింపు లేని విత్తనాలతో పంట నష్టపోయిన రైతుల పొలాలను మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్, కె.రాహుల్ విశ్వకర్మతో కలిసి పరిశీలించారు. సిరి దినపత్రికలో నకిలీ విత్తనాలపై నజరేది ? అనే శీర్షికన ప్రచురించిన కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. మంగళవారం మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో పంట నష్టపోయిన రైతుల పోలాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు గుర్తింపులేని, ప్యాకింగ్ లేని విత్తనాలు తీసుకొని నమ్మి మోసపోవద్దన్నారు. పంట నష్టాన్ని శాస్త్రవేత్తల ద్వారా పరిశీలన జరుపుతున్నామని, నష్టపోయిన రైతుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతుల పొలాలను శాస్త్రవేత్తల ద్వారా పరిశోధనలు జరిపి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. వీరివెంట వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ ఎస్.శ్రీకాంత్, రైతులు ఉన్నారు.

చేగుంట, (సిరిన్యూస్)



- పుల్కల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్
- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్
- పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి
- సింగూర్ సాంఘిక సంక్షేమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



# పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్):** ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ పి. ప్రావీణ్య మండల కేంద్రమైన పుల్కల్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం వివరాలు ఇప్పటివరకు తూకం వేసి మిల్లులకు పంపిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం కు వచ్చిన ధాన్యం సరైన తేమ శాతం ఉన్న ధాన్యం తూకం వేసి వెంటనే మిల్లులకు పంపించాలని సిబ్బందికి సూచించారు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని హార్వెస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఆర్పీఎం ఎక్కువగా ఉంచి హార్వెస్టర్లు నడిపేలా అవగాహన కల్పించాలని తాసిల్దార్ కు సూచించారు. ఆర్పీఎం ఎక్కువగా ఉంచితే ధాన్యం లో తాలు రాదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై హార్వెస్టర్ యజమానులకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని కోదండ రామా ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు రైతులకు నూతన పత్తి కొనుగోలు విధానంపైఅవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ, అధికారులకు మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు కిసాన్ కంపాస్ యాప్ స్లాట్ బుక్ చేసుకొని అందులో సూచించిన విధంగా నిర్ణీత సమయానికి సీసీఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తీసుకురావాలని సూచించారు.

## పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి-కలెక్టర్ పి.ప్రావీణ్య



పుల్కల్ మండల పర్యటనలో భాగంగా సింగూరు లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను (బాలుర) ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలంటే ఉండే భయాన్ని తొలగించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని స్టోర్ రూమ్ను డైనింగ్ హాల్ను కిచెన్ షెడ్ ను పరిశీలించారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బియ్యం సంచుల కింద బియ్యం తడవకుండా చెక్కలు వేసి వాటిపై బియ్యం సంచులు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల కోసం వచ్చిన స్కూలు యూనిఫామ్ క్లాత్ ను వెంటనే పంపి యూనిఫామ్స్ కుట్టించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో తాగునీటి వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి అయినట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. పుల్కల్ మండలం గొంగ్లూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిర ఇండ్లు కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం స్థాయినిబట్టి వెంట వెంటనే బిల్లులు మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి మంజూరైన ఇండ్లు ఇప్పటివరకు నిర్మాణం లో ఏ దశల్లో ఉన్నాయో అధికారులు అడిగితెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఆర్ డి ఓ పాండు, సంబంధిత శాఖల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# రాజీ మార్గమే.. రాజ మార్గం

- జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్) :** క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని, ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. రాజీ పడదగిన కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరు వర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది.




# వెంచర్ల వేటులో..
# చెరువులు మాయం!

## మెదక్ జిల్లాలో కాల్వలు,కుంటలు కనుమరుగు

- ఇరిగేషన్ వనరులను మింగుతున్న రియల్టర్లు
- తెరవెనుక అధికారుల తంత్రాంగం
- రోజురోజుకూ రెచ్చిపోతున్న అక్రమార్కులు
- చక్రం తిప్పుతున్న డీఈ స్థాయి అధికారి
- హైడ్రా తరహా వ్యవస్థ రావాలంటున్న ప్రజలు



**మెదక్ జిల్లాలో కాకతీయుల కాలంలో ప్రజా సంక్షేమం కోసం నిర్మించిన చెరువులు, కుంటలు కబ్జాదారుల చేతుల్లో ఆనవాళ్లు కోల్పోతున్నాయి. నాడు ప్రజల భవిష్యతును దృష్టిలో ఉంచుకుని నిర్మించిన జలవనరులు ఆక్రమణకు గురవుతున్నాయి. అక్రమార్కుల స్వార్థానికి కనుమరుగవుతున్నాయి. అయితే కబ్జా చేస్తున్న వారిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉండడం గమనార్హం. హైదరాబాదులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమణకు గురైతే.. ఇక్కడ మాత్రం చెరువులు, కుంటలే మాయమవుతున్నాయి. దీంతో భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో ఒకప్పుడు జలవనరులతో కళకళలాడేది. నిండుకుండలా ఉండి రైతులకు తాగు, సాగునీరు ఇచ్చేవి. మరోవైపు కాల్వలు, కుంటాలను సైతం అక్రమార్కులు వదలడం లేదు. మెదక్ జిల్లా కేంద్రంలోని చెరువులలో పాటు హైదరాబాద్ సమీపంలో ఉన్న నర్సాపూర్, మనోహరబాద్, తూప్రాన్ ,శివ్వంపేట, రామయంపేట , చేగుంట, వెల్దుర్తి, మాసాయిపేట ప్రాంతాల్లో రియల్ వ్యాపారులు చేరువులు, కుంటలను కబ్జా చేసి తమ వెంచర్లల్లో కలిపేసుకున్నారు. ఇదంతా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు తెలిసినా మామూళ్లకు అలవాటుపడి కళ్ళున్న కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ తరహాలోనే ఇక్కడా హైడ్రా వంటి వ్యవస్థను తేవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు**

(మెదక్ ప్రతినిధి-సిరి న్యూస్)



### మెదక్‌లో చెరువులన్నీ కబ్జా..
### ప్రోత్సహిస్తున్న ఇరిగేషన్ డీఈ

మెదక్ పట్టణ నడిబొడ్డున గల మల్లం చెరువు, పిట్లం చెరువు, గోసముద్రం చెరువు, బంగ్లా చెరువు, ఎదుల చెరువు లు సైతం కబ్జాకు గురైనట్లు ఆరోపణలున్నాయి. ఈ కబ్జా ల వెనుక మెదక్ ఇరిగేషన్ డిఈ పెద్ద ఎత్తున మామూళ్ళ కు అలవాటు పడి అంతా తానై వ్యవహారిస్తూ కబ్జాదారులకు కావాల్సిన పనులు చక్క బెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏండ్ల తరబడి మెదక్ లోనే మకాం వేసిన డీఈ రూ.కోట్లలో అక్రమ ఆస్తులు సంపాదించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఒక్క మల్లం చెరువు సగం వరకు ఇళ్లు నిర్మాణం జరిగి ఉండటం గమనార్హం. 31 ఎకరాలు ఉన్న చెరువు 15 ఎకరాలు కబ్జాకు గురైనట్లు సమాచారం. కొంతమంది రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధుల అండతోనే ఆక్రమణలు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని బంగ్లా చెరువులో ఉన్న నీటితో ఒకప్పుడు రెండు పంటలు పండేవి. ప్రస్తుతం చెరువుంతా కబ్జా కుగురవుతోంది.దీనివెనుక పొలిటికల్ లీడర్లు ఉన్నట్లు సమాచారం.మరో చెరువు ఏదుల్లా చెరువు 17 ఎకరాల విస్తీర్ణం ఉండగా ఇప్పటికే 3 ఎకరాలు కబ్జా గురైంది. ఇంకా కబ్జాలు కొనసాగుతున్నాయి. యధేచ్చగా నిర్మాణాలు సాగిస్తున్నారు. గతంలో ఓ వ్యక్తి చెరువు శిఖం భూమి ఆక్రమించి పెద్ద భవనం నిర్మించగా ప్రస్తుతం అందులో మైనార్టీ కళాశాల కొనసాగుతుంది. పట్టణంలోని పిట్లం చెరువు సైతం దాయర రోడ్డు సినీమ్యాక్స్ థియేటర్ ముందు వైపు కబ్జాకు గురైంది.రోడ్డు పక్కన కొద్దీ స్థలంలో ఉన్న కట్టే ఖార్ఖనా నిర్వాహకులు చెరువును చెరబట్టారు. మెదక్ పట్టణంలో నుంచి వెళ్లే మహబూబ్ నహర్ కెనాల్ కాల్వపై వెంకట్రావు కాలనీ వద్ద అక్రమంగా బ్రిడ్జి నిర్మించి హన్మంతరావు కాలనీలోని వెంచర్ కు దారి వేశారు. దీంట్లో ఇరిగేషన్ అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

### రూ. కోట్ల విలువ చేసే భూములు హాంఫట్...

జిల్లాలోని హైదరాబాద్-నిజామాబాద్ ప్రధాన జాతీయ రహదారి అనుకొని ఉన్న మనోహరబాద్ మండలంలోని ప్రభుత్వ భూములు, చెరువు కుంటలు ఎకరాలకేకరాలు కబ్జా గురయ్యాయి. ఈ ప్రాంతంలో భూముల ధర కోట్లలో పలుకుతుండటంతో ఆక్రమణదారులు యధేచ్చగా కబ్జా చేసి విక్రయించి చేతులు దులుపుకుంటున్నారు. మండలంలో ప్రధానంగా కాళ్లకల్ గ్రామంలో గల ఎల్లారెడ్డి కుంట, గార్లకుంట, మామిడి కుంట, మాదన్నకుంటలు, మనోహరబాద్ లో సాయికుంట, రామాయపల్లిలో ఊరు చెరువు, ముప్పిరెడ్డిపల్లిలో రోడ్డకుంటలు చాలా వరకు కబ్జాకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ చెరువుల్లో సుమారుగా 11 ఎకరాల మేరకు ఆక్రమణకు గురైంది. ఈ మండలం జాతీయ రహదారికి ఆనుకొని ఉండగా చాలా వరకు పరిశ్రమలు ఉన్నాయి. దీంతో చెరువు కుంటల ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. చేగుంట మండలానికి చేగుంటకు పేరునిచ్చిన ఆరు కుంటలు ప్రస్తుతం కబ్జాకు గురై కనిపించకుండా పోయాయి. ఒక్కో కుంట సుమారు 6 ఎకరాల మేర ఉంటుంది. ఇందులో 3 కుంటలు పూర్తిగా కబ్జాకు గురికాగా, మరో మూడు కుంటలు సగం మేర కబ్జాకు గురయ్యాయి. ఈ మండలం సైతం జాతీయ రహదారికి ఆనుకోని ఉండగా అత్యధికంగా పరిశ్రమలు ఉన్నాయి. దీంతో ఇక్కడి భూములకు మంచి డిమాండ్ ఉంది.రూ కోట్లలో ధర పలుకుతుంది. దీంతో ఆక్రమార్కులు రాజకీయ నాయకుల అండతో చెరువు కుంటలను ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే కొల్చారం మండలం రంగంపేటలోని తోల్లవాని కుంటను రెండు వైపు ఆక్రమించి వెంచర్‌లు ఏర్పాటు చేశారు. ఇదే గ్రామంలోని తుర్కల చెరువు 138 ఎకరాలు కాగా ఆక్రమణలకు గురికాగా ప్రస్తుతం 30 ఎకరాలకు మిగిలింది. కొత్త చెరువు విస్తీర్ణం 78 ఎకరాలు ఉండగా ప్రస్తుతం చెరువు 20ఎకరాలకు చేరింది. రాజకీయ నాయకుల అండతో ఆక్రమార్కులు అడ్డగోలుగా ఆక్రమించేస్తున్నారు. ఆక్రమణలపై చర్యలు చేపట్టాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ అధికారులు మామూళ్ళ మత్తులో పడి పట్టించుకున్న పాపాన పోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా కు హైడ్రా తరహా వ్యవస్థను తీసుకొచ్చి కబ్జా కు గురైన చెరువులు, కుంటలు, కాలువలు స్వాధీనం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# నిద్రావస్థలో భద్రతా విభాగం!

- పరిశ్రమల్లో ప్రమాదాలపై చర్యలేవి ?
- నిత్యకృత్యమవుతున్న ప్రమాదాలు
- కానరాని నిబంధనలు... పట్టించుకోని యాజమాన్యాలు

**హత్నూర, నవంబర్ 11(సిరి న్యూస్):** పరిశ్రమల్లో ప్రాణాలు గాలిలో దీపంలా మారాయా... కంపెనీలకు వెళ్లినవారు క్షేమంగా ఇంటికి రావడం గగనమేనా... పరిశ్రమలో ప్రమాదాలు జీవితాలకు రక్షణ లేకుండా చేస్తున్నాయా.. యజమాన్యాల నిర్లక్ష్యం కార్మికుల కుటుంబాలకు రోడ్డున పడేస్తుందా అంటే అవుననే సమాధానం కార్మికుల నుండి వస్తోంది. పరిశ్రమలు కార్మికుల పాలిట యమపాశాలుగా మారాయి. అధికారుల వైఫల్యం ప్రమాదాలకు కారణం అవుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరుస ప్రమాదాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తాజాగా బోరపట్ల ఘటన అందుకు ఉదాహరణ. గతంలో అనేక పరిశ్రమల్లో ప్రమాదాలు ఎంతోమంది ప్రాణాలు హరించాయి. లెక్కలేని మందిని క్షతగాత్రులుగా మిగిలించాయి. అయినా నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి తప్ప అడ్డుకట్ట వేసింది లేదు. కార్మికుల ప్రాణాలు అంటే యజమాన్యులకు లెక్క లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో పారిశ్రామిక కార్మికుల చట్టాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నిస్తున్నారు. రసాయన పరిశ్రమలలో పేలిన రియాక్టర్, పారిశ్రామిక వాడలలో ప్రమాదం, గతంలో పలువురు మృతిని పరిశీలించిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అసలుప్రమాదాలకు కారణం ఎక్కడ ఉంది? మళ్లీ అలాంటివి జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు యజమాన్యాలు చట్టాలను అనుసరిస్తున్నాయా అనేది అత్యంత కీలక అంశంగా మారింది. రసాయనిక పరిశ్రమల్లో, పారిశ్రామిక వాడల్లో ఈ ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి... కార్మికుల ప్రాణాలు గాలిలో ఎందుకు కలుస్తున్నాయనే అనే అంశంపై ఉన్నతాధికారులు విచారణ చేయించాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేయడం, కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు సైతం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల వైపు తొంగి చూడని సందర్భాలు ఉన్నాయి. అందుకే కార్మికుల భద్రతను గాలికి వదిలేశాయి. ప్రమాదం రాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అవగాహన లేని కమిటీలను ఏర్పాటు చేసి ప్రయోజనం ఏమిటని పలువురు అధికారులు చర్చించుకుంటున్నారు.

గతంలో ఎస్ బి ఆర్గానిక్స్ లో జరిగిన ప్రమాదం పెద్దగా మారింది. ఇలాంటివి గతంలో ఎన్నో చోట్లు చేసుకున్నాయి. హత్నూర మండలంలో ఏటా సగటున బయటికి రాకుండా లెక్కలేని ప్రమాదాలు జరిగాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం కాకుండా, అవయవాలు కోల్పోయి వికలాంగులుగా మారడం, గాయాలతో చికిత్స కోసం వస్తూ ఉన్నారు. హత్నూర మండలంలో పారిశ్రామిక వాడలు బోరపట్ల, చందాపూర్, పల్పనూర్, గుండ్లమాచునూర్, మల్కాపూర్, స్థానిక గ్రామస్తులు తన పంట పొలాలలో పంటలు పండక చుట్టుపక్కల చెరువులు, కుంటలలో పరిశ్రమల వ్యర్థ జలం వదలడం వల్ల కాలుష్యం వల్ల చెరువులలో, కుంటలలో చేపలు మృతి చెందడం, గాలిలో కాలుష్యం వల్ల స్థానిక గ్రామస్తులకు చర్మ సంబంధిత వ్యాధులు, శ్వాస సంబంధిత వ్యాధులు, మహిళలకు గర్భ సంబంధిత వ్యాధులు, చిన్నపిల్లల వికలాంగులకు పుట్టడం ఇలా పరిశ్రమ పరిసరాలలో నెలకొన్న పరిస్థితి.

గత మూడేళ్ళుగా పరిశీలిస్తే ఎస్ బి ఆర్గానిక్స్ లో రియాక్టర్ పేలి కొంతమంది మృతి చెందగా, మరికొందరు గాయాల పాలయ్యారు. అపటోరియ యూనిట్ 9 లో సేఫ్టీ లేకుండా మృతి చెందినా గుట్టుచప్పుడు కాకుండా బయట తెలవకుండా జరిగినవి ఎన్నో ఉన్నాయి. అపిటోరియా యూనిట్ వన్ లో కూడా వేరే రాష్ట్రానికి చెందిన కార్మికుడు మృతి చెందాడు. ఇలా చాలామంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి పరిస్థితుల్లో విడుదలయ్యే వాయువులు, సేఫ్టీ వాల్చర్ వాల్ ద్వారా, డంపు ట్యాంకుల్లోకి వెళ్లేలా ఏర్పాట్లు, సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అన్న విషయాన్ని సంస్థ ఉద్యోగులు తనిఖీలు చేస్తూ ఉండాలి. నిబంధన ప్రకారం ఆరు నెలలకు ఒకసారి గుర్తింపు పొందిన సంస్థతో తనిఖీలు చేయించుకొని ధ్రువపత్రాలు తీసుకోవాలి. అత్యంత కీలకమైన పరీక్షలను కూడా కొన్ని యజమాన్యులు మొక్కుబడిగా నిర్వహిస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ యంత్రాంగం కూడా ఈ విషయంలో అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తుంది. వీటితోపాటు కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలకు దగ్గర వెల్డింగ్ స్మోకింగ్ చేయడం, యంత్రాలు వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రత పరికరాలు ఇవ్వకపోవడం, నైపుణ్యం లేని శ్రామికులతో పని చేయించడం, భద్రత తనిఖీలు సరిగ్గా జరగకపోవడం, రసాయనాల దగ్గర నిల్వ చేయడం లాంటివి ప్రమాదాలకు కారణంగా పలువురు నిపుణులు చెబుతున్నారు. రియాక్టర్ల భద్రతపై ప్రత్యేక విభాగం ఉండాలని, ప్రతి పరిశ్రమలలో భద్రత విభాగం ఉన్నా ఫలితం శూన్యం. ఆ మేరకు తగిన పరికరాలు లేకపోవడం ప్రమాదాలకు తావిస్తోంది. గోదాముల్లో రసాయనాల రాపిడి వల్ల ప్రమాదాలు సంభవించే పరిశ్రమల్లో ఔషధ, టెక్స్టైల్స్, పేపర్ తయారీ, కెమికల్, పెట్రోలియం, లోహ, ఫార్మా యంత్రాల తయారీ వంటి పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలలో ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. అంతేకాకుండా ఈ పరిశ్రమలలో పనిచేస్తున్నప్పుడు కార్మికులు యంత్రాల్లో పడిపోవడం, పరికరాలు ఊడి మీద పడటం, విద్యుత్ ప్రమాదాలు, గ్యాస్ లీకేజీలు, కరిగిన వేడి లోహాలు పడటం, సేఫ్టీ లేకుండా యంత్రాల దగ్గరకు వెళ్లటం తదితర కారణాలతో ప్రమాదాలు జరగడం జరుగుతుంది. ఇలాంటి దానిపై తనిఖీలు సమయంలో మినహా ఇతర సమయాల్లో యంత్రాల నిర్వహణలో యజమాన్యుల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక ప్రమాదం జరిగినప్పుడు దానికి కారణాలపై ఆధ్యాయనం చేసి పరిశ్రమపై కఠిన నిబంధనలు అమలు చేస్తే ప్రమాదాల కట్టడికి కాస్తయినా అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.












# కొనుగోలులో ఆలస్యం ఉండొద్దు



- పరిశీలించిన అదనపు కలెక్టర్
- ఇప్పటివరకు 70 వేల 100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ నవంబర్ 11 (సిరిన్యూస్) :**మెదక్ మండలం పాతూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంగళవారం సందర్శించారు. ధాన్యం కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించి... ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి. ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. సరిపడా టార్పాలిన్లను అందుబాటులో పెట్టుకోవాలని.. వాతావరణ ప్రతికూల ప్రభావం వలన వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రంలో ఉన్న ధాన్యం తడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు 70 వేల 100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం




- జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్

**మెదక్ నవంబర్ 11 (సిరిన్యూస్) :** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ అన్నారు.ఆయన 137 జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ నగేష్ అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు.దేశంలోని విద్యాభివృద్ధికి బాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. జర్నలిజంలో అపార అనుభవంతో ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని చెప్పారు. కేంద్ర విద్యాశాఖా మంత్రిగా పని చేసి విద్యావ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకవచ్చారని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీ కొని తల్లి మృతి

- ప్రాణాపాయ స్థితిలో కొడుకు



**నార్సింగి, నవంబర్ 11 (సిరి న్యూస్) :** మండల పరిధి జాతీయ రహదారి 44 వల్లభాపూర్ వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుం ది. వల్లభాపూర్ లో నివసించే తల్లి, కొడుకు రామాయంపేట లోని ఆసుపత్రికి వెళుతుండగా మలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని రామాయంపేట నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న గుర్తు తెలియని లారీ వెనుక వైపు నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన తల్లి ధర్మారం బాలమణి (58) ఘటనా స్థలంలోనే మృతి చెందగా కొడుకు ధర్మారం రాములు కు తీవ్ర గాయాలై ప్రాణా పాయ స్థితిలో ఉండగా స్థానిక ఎస్ఐ బీమరి సృజన చికిత్స కోసం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి 108 అంబులాన్స్ లో తరలించారు. గుర్తు తెలియని వాహనం, డ్రైవర్ పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# ఇసుక లారీ సీజ్



**కౌడిపల్లి నవంబర్ 11 ( సిరి న్యూస్) :** అర్ధరాత్రి ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీని సీజ్ చేసి స్టేషన్ కు తరలించిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్సై మురళి వివరాల ప్రకారం పోలీస్ సిబ్బంది సోమవారం రాత్రి 765 డి జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో మెదక్ నుండి నర్సాపూర్ వైపు వస్తున్న టీఎస్ 15 యు డి 1 3 5 7 లారీని ఆపి సిబ్బంది సంబంధిత ధూపత్రాలు అడగగా లారీ డ్రైవర్ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఇసుక లోడుతో ఉన్న లారీని సీజ్ చేసి స్టేషన్ కు తరలించి మధు పోలీస్ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళి తెలిపారు



# గిరిజనులకు ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలి

- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్



**చౌటకూర్ నవంబర్ 11 (సిరిన్యూస్):** అందోల్ నియోజకవర్గం పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ పేర్కొన్నాడు. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజన జనాభా ప్రకారం రిజర్వేషన్లు బడ్జెట్ ఇతర సౌకర్యాలు లభిస్తాయి అన్నారు. 2014 పూర్వం సమైక్యాంధ్రప్రదేశ్ గిరిజనులకు ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి జరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెరిగాయి. తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాలు రెండు నుండి మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాలు గిరిజనకే అసెంబ్లీలో 12 జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటు రెండు స్థానాలు కేటాయించి రాష్ట్ర గిరిజన జనాభాలో ఏడు నుండి ఎనిమిది శాతం గిరిజను ఉండే ఏడు మైదాన ప్రాంత జిల్లాకు అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల్లో ఒక స్థానాన్ని కేటాయించలేదన్నారు. దీని ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లోని కేవలం 3 ఏజెన్సీ జిల్లాలు గిరిజనులకే అసెంబ్లీ పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతంలోని ఏడు జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించాలన్నారు. రాష్ట్ర గిరిజన జనాభాలో 70% మైదాన ప్రాంత జిల్లాలో మహబూబ్నగర్ మెదక్ రంగారెడ్డి నిజాంబాద్ కరీంనగర్ నల్గొండ హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రామావత్ కిషన్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ భీమ్లా నాయక్, కి మ్ ఖీమ్ లాల్ నాయక్, కోలం పాండ్యా, మల్లికార్జున్, మోత్య నాయక్, భజనకారి సుభాష్ నాయక్, గోమ్య నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

- పశు పోషకులు పశువులకు టీకాలు ఇప్పించాలి
- జిల్లా పశువర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ వెంకటయ్య
- జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కుసంగిలో జాతీయ వ్యాధి నివారణ కార్యక్రమం
- ఉచిత గాలికుంటు టీకాల మెగా పశువైద్య శిబిరం



**టేక్మాల్ నవంబర్ 11: ( సిరి న్యూస్):** మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ జాతీయ పశువైద్య నియంత్రణ పథకంలో భాగంగా అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వ తేదీ వరకు జిల్లా లోని అన్ని మండలలో గల జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో జిల్లావ్యాప్తంగా 1,52,534 పాడి రైతుల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గాలికుంటు వ్యాధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గాలికుంటు వ్యాధి పశువులలో వచ్చే అంటువ్యాధి.ఈ వ్యాధి వచ్చిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది,ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సౌజన్యంతో పాడి రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.3 నెలల పైబడిన పశువులకు చూడి పశువులకు కూడా కచ్చితంగా టీకాలు ఇప్పించాలని పేర్కొన్నారు.వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కన్నా నివారణ ముఖ్యం కాబట్టి పశు పోషకులు కచ్చితంగా టీకాలు ఇప్పించాలని పేర్కొన్నారు. పాడి రైతులకు మేలు జాతి పశు సంపద అభివృద్ధి మరియు పశు గ్రాసాల సాగు ప్రాముఖ్యత,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,పశు పాకల పరిశుభ్రత గురించి, దూడలలో నట్టల నివారణ మందులు త్రాగించడం వలన కలుగు ప్రయోజనాల గురించి పశు పోషకులకు అవగాహన కల్పించారు. మండల పశువైద్య అధికారులు డాక్టర్.నాగరాజు, డాక్టర్ సౌమ్య, డాక్టర్ నాగార్జున పాటిల్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్. పశు వైద్య జూనియర్ వెటరినరీ ఆఫీసర్ యం.హన్మంతు, యం. సతీష్ కుమార్, సిబ్బంది కృష్ణ, పరమయ్య, గోపాల మిత్ర రవి, గ్రామ పాడి పశువుల పశుపోషకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**పటాన్ చెరు, నవంబర్,11, (సిరి న్యూస్) :** సంగారెడ్డి హైదరాబాద్ జాతీయ రహదారి పై ట్రూ ఫ్లో కంపెనీ ముందు మంగళ వారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో బీదర్ జిల్లా కు చెందిన చంద్ర శేఖర్ (30) మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఇతను ప్రస్తుత నివాసం బషీర్ బాగ్, హిమయత్ నగర్ లో ఉంటున్నారని చెప్పారు. డ్రైవర్ తన వాహనం ను అతి వేగంగా, అజాగ్రత్తగా, నడిపి నడుచుకుంటు రోడ్డు పై వెళుతుండగా వాహనం స్పీడ్ గా వచ్చి డీ కొట్టిందన్నారు. అతని తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృత దేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి లోనీ మార్చురి లో భద్ర పరచి నట్లు తెలిపారు.మృతుని తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎంపీ సహకారంతో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు





**గుమ్మడిదల రూరల్, నవంబర్ 11 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని రాంరెడ్డి భావి గ్రామంలో ఎంపీ రఘునందన్ రావు సహకారంతో ఐమ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు గుమ్మడిదల మండలం మారుమూల ప్రాంతమైన రాంరెడ్డి బావి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా చీకటిగా ఉన్న బస్టాండు ప్రాంతం రాత్రి వేళలో ప్రయాణానికి వెళ్లాలన్న బస్టాండ్ దగ్గరలో ఉన్న చీకటి వల్ల ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయాన్ని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి ద్వారా తెలుసుకున్న ఎంపీ రఘునందన్ రావు ఆయన కృషితో ఐ మాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు రామ్ రెడ్డి బావి గ్రామంలో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేసినందుకు ఎంపీ రఘునందన్ రావు కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఐకేపీ కేంద్రాల పరిశీలన





**హత్నూర, నవంబర్ 11 (సిరి న్యూస్) :** హత్నూర మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ఈసీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏపిడీ సూర్యారావు , డీపీఎం రమేష్ , ఏపీఎం, సీసీతో కలిసి హత్నూర, దేవులపల్లి, దౌల్తాబాద్ గ్రామాల్లోని ఐకేపీ, పీపీసీ సెంటర్లను సందర్శించారు. పరిశీలనలో భాగంగా కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం నాణ్యత, తూకం విధానం, రైతులకు చెల్లింపుల ప్రక్రియ, సెంటర్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు తెలిపారు . రైతుల ధాన్యం కొనుగోలు పారదర్శకంగా సాగాలని, ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షులు, సిబ్బంది, గ్రామ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుకు మద్దతు ధర అందేలా చూడాలి




- రైతులు, అధికారులు, చక్కర కర్మాగారాల యజమాన్యాలతో కలెక్టర్ సమావేశం
- చక్కెర కర్మాగారాలను అధునికరించాలి
- చెరుకు హార్వెస్టింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికల రూపొందించాలి
- హార్వెస్టింగ్ అయిన చెరుకు వెంటనే ఫ్యాక్టరీకి చేర్చి తూకం వేసేలా చూడాలి
- వ్యత్యాసం చూపకుండా రైతులందరికీ ఒకే ధర చెల్లించాలి
- మద్దతు ధర, రవాణాచార్జిల విషయంలో రైతులు కంపెనీలు ఎవరు నష్టపోకుండా చూడాలి
- యంత్రాల ద్వారా నరికే చెరుకు సహేతుకంగా ఉండాలి
- పి.ప్రావీణ్య జిల్లా కలెక్టర్

సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్) : చెరుకు రైతుకు గిట్టుబాటు అయ్యేలా చక్కర కర్మాగారాల యజమాన్యాలు మద్దతు ధర నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లో చక్కర కర్మాగారాల ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు షుగర్ కేన్ ఇన్స్పెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి తదితరులతో కలిసి ప్రస్తుత సీజన్లో చెరుకు క్రషింగ్, మద్దతు ధర నిర్ణయించడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు నష్టపోకుండా కంపెనీ నష్టపోకుండా రైతుకు గిట్టుబాటు అయ్యేలా మద్దతు ధర చెల్లించాలని రెండు రోజుల్లో మద్దతు ధరలతో పాటు రవాణాచార్జీల నిర్ణయం కూడా కంపెనీలు ప్రకటించాలని ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులకు సూచించారు. చక్కర ఫ్యాక్టరీల యజమాన్యాలు ఫ్యాక్టరీల యజమాన్యాలు తమ జోన్ పరిధి నాన్ జోన్ పరిధి రైతుల పట్ల వ్యత్యాసం చూపకుండా అధిక ధరను ప్రకటించాలన్నారు. చెరుకు యంత్రాల ద్వారా చెరుకు హార్వెస్టింగ్ చేసే రైతులకు తరువు శాతాన్ని నిబంధనల మేరకు తీసుకోవాలన్నారు రైతుకు రైతుకు మధ్య వ్యత్యాసాన్ని చూపడం సరికాదన్నారు వ్యవసాయ అధికారుల సహాయంతో సహాయ చేరుకు కమిషనర్ పర్యవేక్షించి ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా రైతులందరికీ మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ రైతులకు అందాల్సిన రవాణా ప్రోత్సాహాన్ని విత్తన ప్రోత్సాహాలను ప్రతి రైతుకు అందించాలని ఫ్యాక్టరీల యజమాన్యాలకు సూచించారు. జహీరాబాద్ మొగుడంపల్లి మండలాలకు చెందిన రైతులకు కూడా అందాల్సిన రైతులను వెంటనే ఇవ్వాలని ఫ్యాక్టరీల యజమాన్యాలను ఆదేశించారు. ఫ్యాక్టరీలకు వచ్చిన చెరుకు 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా చూడాలని గణపతి ఫ్యాక్టరీ జోన్ కు సంబంధించి రైతులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత రైతుల చేరుకు క్రషింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెరుకు రైతులకు సలహాలు సహకారాలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ మొబైల్ నెంబర్ను అందుబాటులో ఉంచాలని కంపెనీల యాజమాన్యాలను ఆదేశించారు. అవసరమైతే వ్యవసాయ అధికారుల సహాయం తీసుకొని హార్వేస్టర్ యజమానులతో సమావేశం నిర్వహించి ఒకరోజు ఒక గ్రామంలో హార్వెస్టింగ్ జరిగితే ఆ గ్రామానికి సంబంధించిన చెరుకు మొత్తం 6 నుంచి 12 గంటల లోపు క్రషింగ్ జరిగేలా పక్కా ప్రణాళికను రూపొందించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. చక్కెర ఫ్యాక్టరీల యజమాన్యాలు రెండు రోజుల్లో వారి యొక్క నిర్ణయాన్ని సహేతుకంగా రైతులకు లాభదాయకంగా ఉండేలా ప్రకటించాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ప్రతినిధులు కృష్ణమోహన్, యుగంధర్, వెంగల్ రెడ్డి రవీందర్ రెడ్డి గోపి చక్కర శాఖకు సంబంధించి శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి




సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్) : భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మాధురి హాజరై, మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ,మహా విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 ను జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టి ఫలితంగానే భారతదేశంలో విద్యా విస్తరణకు పునాదులు వేశారని, దేశ యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి విశాలాక్షి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్,లు కలెక్టరేట్ సిబ్బంది, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓయో హోటల్ రూమ్ లో యువకుడి ఆత్మహత్య

అమీన్ పూర్ నవంబర్ 11 (సిరి న్యూస్): రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ కమాన్ వద్ద గల లావీష్ ఓక్ పేరుగల ఓయో రూంలో అఖిల్ (31) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రామకృష్ణ కథనం ప్రకారం రామచంద్రాపురం సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్న అఖిల్ (31) ఈ నెల 10న ఓయో రూంలో రూం తీసుకున్నాడు. అదేరోజు సాయంత్రం వేళ తన తండ్రి సంగీత్ రావుకు ఫోన్ చేసి క్రికెట్ బెట్టింగ్ లో మోసపోయానని చెప్పాడు. తన తండ్రి సంగీత్ ఇంటికి రావాలని, వచ్చాక మాట్లాడుతానని చెప్పాడు. ఇంటికి వస్తానని అఖిల్ మెసేజ్ చేశాడు. ఈ క్రమంలో అఖిల్ కోసం తండ్రి సంగీత్ రావు, ఫ్రెండ్స్, చుట్టాల వద్ద వెతుకుతున్నారు. ఈ క్రమంలో లావీష్ ఓక్ ఓయో రూం వారు ఆర్సీపురం పోలీసులకు సమాచారం అందించి ఒక వ్యక్తి రూం తలుపు తీయడం లేదని చెప్పగా అక్కడకు వెళ్లి తలుపు, కిటికీ అద్దాలు పగలగొట్టి కుటుంబ సభ్యుల సమక్షంలో లోపల కు వెళ్లారు. అఖిల రూంలోనే ఫ్యాన్ కు టవల్ తో ఉరేసుకుని మృతి చెందడంతో మృతదేహాన్ని కిందకు దించారు. తండ్రి సంగీత్ రావు ఫిర్యాదు మేరకు రామచంద్రాపురం ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ది మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో స్కూల్ లో నాలెడ్జ్ ఎక్స్‌పో



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్) : సంగారెడ్డి చౌరస్తా సండే మార్కెట్ లోని ది మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ నవనీత సంతోష్ఆధ్వర్యంలో నాలెడ్జ్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులకు మారుతున్న కాలానుగుణంగా విద్యారంగంలోని మార్పులు, సమాజంలోని మార్పులు, మన సంస్కృతి, సంప్రదాయాలను విశ్లేషిస్తూ విద్యార్థులతో నాలెడ్జ్ ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మన ఆచార సంప్రదాయాలను విద్యార్థులకు అద్భుతంగా వివరించారు. ఈకార్యక్రమంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వాసవి మా ఇల్లు సేవా సంస్థ అధ్యక్షులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్, మాస్టర్ మైండ్స్ స్కూల్స్ చైర్మన్ రాజు సంఘాని, హోప్ న్యూరో హాస్పిటల్ ఎండి. కృష్ణమూర్తి, అడ్వకేట్ అభినవ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గున్నారు.

# విద్యే సమాజ అభివృద్ధికి మూలం




సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్) : మహాత్మా జ్యోతిబా బాలుర పాఠశాల, సంగారెడ్డిలో మంగళవారం జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన శిబిరం ప్రధాన జిల్లా సెషన్స్ జడ్జి-కమ్-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జి.భవాని చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించబడింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి.సౌజన్య ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ, భారత తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్మరించి, విద్య ప్రతి వ్యక్తికి మౌలిక హక్కు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శక శక్తి అని వివరించారు. ఆమె విద్యార్థులకు న్యాయ అవగాహన, పిల్లల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. ధన్‌రాజ్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని, న్యాయ స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పులి చనిపోయింది పాపం ఎవరిది

**తూప్రాన్,నవంబర్ 11 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో గత ఆరు నెలలుగా చిరుత పులి సంచరిస్తుందన్న విషయం అన్ని గ్రామాల ప్రజలు పత్రికాల లో వాట్సప్ గ్రూపు లలో తెలియజేస్తున్నారు అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోలేదు చివరకు పులి మెదక్ జిల్లా చేగుంట మండలం గొల్లపల్లి సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గొడుగు పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో సోమవారం సాయంత్రం సమయంలో కొంతమంది గ్రామస్తులకు కనిపించిందన్న సమాచారం ఉదయం సరికి మరణించిన చిరుత పులి. మంగళవారం పులి చనిపోవడానికి కారణం ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న తూప్రాన్ మండలంలోని పలు గ్రామల ప్రజలు కోనయపల్లి మల్కాపూర్ గుండ్రెడ్డి పల్లి దాతర్ పల్లి గ్రామ సమీపంలో ఓ కొండపైన పడుకొని ఉన్న పులిని గ్రామస్తులు వారం రోజులలో రెండు సార్లు చూడడం జరిగింది ఆరు నెలల వ్యవధిలో పులిని ఒక్క సారైనా బోన్లు పెట్టి బంధించే ఏర్పాట్లు చేయలేని ఫారెస్ట్ అధికారులు అసలు ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తున్నట్టు పులి ఆహారం కోసం రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు సంచరిస్తుందని సీనియర్ అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు.. కానీ స్థానికంగా ఉన్న అధికారులు బీట్ ఆఫీసర్ కాకుండా పైనున్న పెద్ద అధికారులు ఎందుకు స్పందించలేదు.. అడవిలో పులి కోసం గాలింపు చర్యలు చెయ్యలేదు ఇన్నిసార్లు పులి కనబడడంతో అడవి ప్రాంతంలో ఉన్న పొలాల వద్దకు రైతులు భయంతో వెళ్లకపోవడం పశువుల కాపరులు గొర్ల కాపరులు అడవికి మేత కోసం వెళ్లడం మానేశారు ఇదంతా జరుగుతుంటే ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు సమాచారం అందించిన అడవిలో పులిని పట్టుకుని ప్రయత్నాలు చేయలేకపోయారు.. గాలింపు చర్యలు చేపట్టాలి పులి కోసం బోన్లను ఏర్పాటు చేసి బంధించాలని వేడుకున్నఅటవీ శాఖ అధికారులు తూతూ మంత్రంగా వచ్చి వెళ్లారు కానీ పులి సంచరించే ప్రాంతాన్ని ఒక్క రోజు గుర్తించలేరు చివరకు పులి సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలో గొడుగుపల్లి గ్రామ ప్రాంతంలో మరణించింది అన్న వార్త తెలియడంతో 6 నెలల క్రితం కోనయపల్లి గ్రామంలో గ్రామ యువకులు నాయకులు తరిమి కొట్టినప్పుడే అధికారులు జాగ్రత్త పడి





ఉంటే గ్రామంలో తిరుగుతున్న చిరుతను బంధించి ఉంటే బతికి ఉండేదని భావిస్తున్నారు.. సంబంధిత ఫారెస్ట్ అధికారులు కొద్ది పాటి గా శ్రమిస్తే పులి బతికేదని పులి నిచూసినవారు తూప్రాన్ మండల గ్రామ ప్రజలు అధికారుల నిర్లక్ష్యమే కారణమని అంటున్నారు

# జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ విజయం ఖాయం

- మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామ గౌడ్

**కౌడిపల్లి నవంబరు 11 (సిరి న్యూస్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ అన్నారు. మంగళవారం కౌడిపల్లి లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల గురించి ఆయన విలేకరులతో మాట్లాడారు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరని ఇచ్చిన గ్యారెంటీలు తుంగలో తొక్కి ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ఉప ముఖ్యమంత్రి తో కాన్వాయ్ తో తిరిగిన ప్రజలు మాత్రం బిఆర్ఎస్ కే పట్టం కడతారని అన్నారు. కాంగ్రెస్ ఓడిపోతామనే భయంతో అల్లర్లు సృష్టిస్తుందని అధికారంతో ఎన్ని అక్రమాలకు పాల్పడిన చివరికి విజయం మాత్రం మాగంటి సునీతదే అని అన్నారు ఓ పక్క హైడ్రా పేరుతో పేదోడి గూడును
కూలుస్తుంటే ఓట్లు ఎలా పడతాయని ఆయన ప్రశ్నించారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో ఇల్లు కూల్చుడే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని అందుకే ప్రజలు బీఆర్ఎస్ పక్షాన



ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ను నమ్మి మోసపోయామని ప్రజలు చర్చించుకుంటున్నారని త్వరలో తిరుగుబాటు తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్లును పరిశీలించిన
# తహసీల్దార్ శివప్రసాద్

**చేగుంట నవంబర్ 11,సిరి న్యూస్) :** చేగుంట మండలం బోనాల గ్రామంలో ఉన్నటువంటి భారతీ రైస్ మిల్లు ను మంగళవారం తమ సిబ్బందితో చేగుంట తాసిల్దార్ శివప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా చూడాలని, ధాన్యం లోడు తో వచ్చిన లారీలను తొందరగా ఆన్లోడ్ చేసి తిరిగి సెంటర్లకు పంపించే విధంగా చూడాలని, రైస్ మిల్లులో హమాలీలను ఎక్కువ పెట్టుకోవాలని అన్నారు. ఆర్ ఐ, జై భారత్ రెడ్డి,సర్వేయర్ రవీందర్, పాల్గొన్నారు



# విద్యుత్ ఏఈగా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ

**పెద్ద శంకరంపేట్ నవంబర్ 11 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండలానికి నూతన విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్గా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇదే మండలంలో ఏఈగా సేవలు అందించిన ఆయన, పాపాన్నపేట ఏఈగా పనిచేసి మళ్ళీ తిరిగి పెద్ద శంకరంపేటకు బదిలీ కావడం జరిగింది. ప్రాంతీయ ప్రజలకు అప్పటికే పరిచయం ఉన్న అధికారి కావడంతో ప్రజలు, గ్రామ ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండల పరిధిలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, లైన్ల అప్‌గ్రేడేషన్, ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ, తక్షణ స్పందనతో సమస్యల



పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో సమన్వయంగా ముందుకు సాగుతామని చంద్రశేఖర్ తెలిపారు. విద్యుత్ సంబంధిత ఏ విధమైన సమస్యలు ఉన్నా కార్యాలయానికి వచ్చి నేరుగా కలవొచ్చని, ప్రజల అవగాహనతో సమస్యలను త్వరగా పరిష్కరించగలమని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలో సిబ్బంది, లైన్‌మెన్లు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉన్నామని ఏఈ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ మోహన్ బాబు విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

# అట్టహాసంగా క్రీడల పోటీలు



**చిన్నశంకరంపేట నవంబర్ 11 (సిరి న్యూస్):** నవంబర్ 14 బాలల దినోత్సవం పోర్ట్స్ మీట్ సందర్భంగా మంగళవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకరంపేట లో ఘనంగా ప్రారంభయ్యాయి. పాఠశాలలో గ్రీన్ రెడ్ బ్లూ ఎల్లో హౌసెస్ ఏర్పాటు చేసి వాలీబాల్ కబడ్డీ కోకో జూనియర్ గర్ల్స్ సీనియర్ గర్ల్స్ బాయ్స్ తో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్ మాట్లాడుతూ..విద్యార్థు లు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.మొదటిరోజు కావడంతో వాలీబాల్, కబడ్డీ వంటి విభాగాల్లో ఉత్సాహభరిత పోటీలు జరిగాయని పేర్కొన్నారు.

# తూప్రాన్‌లో దుకాణాల తొలగింపు



**తూప్రాన్ నవంబర్ 11 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలో మంగళవారం రోజు నాడు మున్సిపల్ కమిషనర్ సిబ్బంది తూప్రాన్ ఎస్సై పోలీస్ సిబ్బందితో తూప్రాన్ పట్టణంలో రోడ్డుపై పెడుతున్న పూలు పండ్ల కూరగాయలు ఇతర చిరు వ్యాపా రాల దుకాణాలను తొలగించిన అధికారులు మేము దుకాణాలు నడపకపోతే బతకలేము సార్ చిరు వ్యాపారుల విజ్ఞప్తి మేరకు పాత మున్సిపల్ కార్యాలయం వెనకాల ఉన్న స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఎస్ ఐ శివానందం అధికారులు మాట్లాడుతూ వ్యాపారస్తులకు వచ్చిపోయే వాహనాలకు ప్రయాణికులకు మంగళవారం మార్కెట్ జరుగుతుంది కాబట్టి వచ్చే చుట్టుపక్క గ్రామల ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్న రోడ్డు సమస్యను తొలగించడమే దీని ముఖ్య ఉద్దేశం అని వారు తెలిపారు వీరితోపాటు సిబ్బంది పాల్గొన్నారు





# వెల్దుర్తి మెదక్ రోడ్డు నరకానికి బోర్డు

- రోజువారి ప్రయాణం నరకం
- నామరూపాలు కోల్పోయిన వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి
- గోతులు మొన తేలిన రాళ్లతో మరింత అద్వాన్నం
- అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధుల అలసత్వం

**వెల్దుర్తి నవంబర్ 11, (సిరి న్యూస్):** రెండు నెలల కిందట వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి గురించి వెల్దుర్తి మండల ప్రజలకు శుభవార్త చెబుతున్నామని అని అనగానే మండల ప్రజలు, అలాగే ప్రయాణికుల ఆనందం అంత ఇంత కాదు. మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఇక ఈ వెల్దుర్తి మెదక్ రోడ్డుపై మనకు కష్టాలు తీరినట్టే అని ప్రజలు అలాగే ప్రయాణికులు ఒక పాటి సంబరాలు కూడా చేసుకున్నారని చెప్పవచ్చు. తీరా చుస్తే నెలలు గడిచిపోతున్నాయి కానీ ఈ నరక ప్రాయమైన రోడ్డు మాత్రం మాకు తప్పట్లేదు అని చెప్పి వెల్దుర్తి నుండి మెదక్ కి వెళ్లే ప్రయాణికులు అలాగే మండల ప్రజలు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మితిమీరిన వేగంతో వస్తున్న టిప్పర్ అలాగే ధాన్యం లారీల ను చుస్తే ద్విచక్ర వాహన ఆటో చోదకులు బెంబేలు ఎత్తుతున్నారు. వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారిపై వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు ఆటో చోదకులు నిత్యం ప్రయాణిస్తుంటారని , ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ప్రయాణికులకు ఆందోళన చెందుతున్నారు. కొన్నిసార్లు ద్విచక్ర వాహన దారులు జారిపడి గాయాల పాలవుతున్నారు అలాగే ఆర్టీసీ బస్సులు ఆటోలు ఈ రోడ్డు పై ప్రయాణం చేయడంతో ఉయ్యాల జంపాల అనే సామెత గుర్తొస్తుందని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు టిప్పర్లు, లారీలా, దుమ్ము, మరోవైపు పెద్దపెద్ద గుంతలతో వావన దారుల పరిస్థితి వర్ణన తితంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా రహదారి అడుగడుగున గుంతలు పడి మరీ దారుణంగా మారిపోయింది ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవలసి వస్తుంది అని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.



## బాగు చేయండి మహాప్రభు అంటూ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

వెల్దుర్తి మెదక్ ప్రధాన రహదారి గోతుల మయంగా ఉందని వాహనా దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు. దుమ్ము ధూళితో నిండి ఉండడం వల్ల రహదారిపై వచ్చే వావానలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి అని చెప్తున్నారు. ద్విచక్రవావాన దారులు ఈ రూట్లో ప్రయాణాలు చేయాలంటే వామ్మో అంటున్నారు. ఈ రోడ్డు మార్గం గుండా రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే గుంతలో పడి దావకణాల పాలు కావాల్సి దుస్థితి నెలకుంటుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ మండల ప్రతినిధులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసి ఈ రోడ్డు విషయం తీసుకురాగా తొందర్లోనే ఈ విషయాన్ని మాట్లాడి పనులు జరిగే విధంగా ప్రయత్నిస్తానని వారికి చెప్పారని మండల నాయకులు చెప్పడం జరిగింది. ఏదేమైనా మెదక్ ప్రధాన రహదారిపై శుభవార్త అన్న విషయం 2026 వరకు సాధ్యపడుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు



- నాణ్యమైన విత్తనము -రైతన్నకు నేస్తం
- తునికిలో క్షేత్ర దినోత్సవం
- జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ

**కౌడిపల్లి నవంబర్ 11 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని తునికి గ్రామంలో మంగళవారం నాణ్యమైన విత్తనము -రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త కే. రాహుల్ విశ్వకర్మ వరి పంటకి సంబంధించి ఎం టి యు - 1010 రకాన్ని పరిశీలించారు. శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ రైతులతో మాట్లాడుతూ... నాణ్యమైన విత్తనంతో పంటలు సమృద్ధిగా పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని మహోత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం సంయుక్తంగా ప్రతి మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి విత్తన కిట్లు అందజేయడం జరిగింది అన్నారు. ఎం టి యు 1010 నాణ్యమైన విత్తనాలను రైతులు తమ పొలాల్లో పండించి తద్వారా పండిన విత్తనాల్ని ఇతర రైతులకు చేరవేసేలా చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఇది విత్తన లభ్యతను పెంచడమే కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించుటకు దోహదపడుతుంది అని అన్నారు, అలాగే రైతులకు అవసరమైన సూచనలు సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుంది అని తెలిపారు. వరి పంటలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి. పుణ్యవతి మాట్లాడుతూ విత్తనాన్ని ఒక రైతు నుండి మరొక రైతులకు ఇవ్వడం ద్వారా మంచి లాభాలు నాణ్యమైన విత్తనాన్ని పొందవచ్చు అని తెలిపారు. మండల మానిటరింగ్ అధికారి డా.అరుణ శ్రీ మాట్లాడుతూ ఈ విత్తనాన్ని సురక్షితమైన ప్రదేశంలో నిల్వ చేసుకొని వచ్చే సీజన్ కి వాడవచ్చు అని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జే.స్వప్న , వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.నరేందర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్-1 ఎస్. శ్రీకాంత్, గ్రామ రైతులు కొర్ర శ్రీను, వి.రాములు,పద్మ కిష్టయ్య, ఆల్మాయిపేట శ్రీనివాస్,దొంతుల రాములు, రమావాత్ పఖీర, పోచాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ





**చిన్న శంకరంపేట నవంబర్ 11 (సిరి న్యూస్) :** మండలంలోని పోలీస్ స్టేషన్ ను తుప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ ఇన్స్పెక్షన్ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డ్స్ మరియు కేసు ఫైళ్లను తనిఖీ చేశారు చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారికి సరియైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. విధుల్లో అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శంకరంపేట మండలంలో ఉన్న రౌడీలు మరియు సస్పెక్ట్ లతో మాట్లాడి వారికి సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు.రామాయంపేట సిఐప వెంకట రాజా గౌడ్ మరియు ఎస్ఐపి నారాయణ గౌడ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ జీవేందర్

**ఆందోల్ నవంబర్ 11 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం జోగిపేట లోమంగళవారం విద్యార్థులంతా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర 1 కళాశాలలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవము , మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధులలో ముందువరుసలో నిలిచి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణం ప్రాణంగా పెట్టారని పేర్కొన్నారు. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకుంటామని తెలిపారు. స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. మౌలానా ఆజాద్ దేశంలో విద్యా వ్యాప్తి, సమాన అవకాశాల కోసం నిరంతర కృషి చేశారని ప్రిన్సిపాల్ జీవేందర్ తెలిపారు. మైనార్టీ వర్గాల ఉన్నతికి, సమాజ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేశారు. విద్యార్థులు ఆయన గొప్పతనాన్ని తెలుసుకొని ఆదర్శంగా తీసుకోవాలని, ముఖ్యంగా బాలలు విద్యను మధ్యలో ఆపివేయకుండా, మంచి ఉద్యోగాలను సాధించి సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. తొలి విద్యాశాఖ మంత్రి అయిన ఆయన జీవితకాలం ప్రతి ఒక్కరికి విద్య అనే లక్ష్య సాధనకు కృషి చేశారని తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరచాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు టీచింగ్ నాన్ టీచింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ తహసిల్దార్ కు తప్పిన ప్రమాదం

**గజ్వేల్ నవంబర్ 11 (సిరి న్యూస్)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రాజీవ్ రహదారి శనిగరం-శంకర్ నగర్ వద్ద అదుపుతప్పి కల్వర్టుని ఢీ కొట్టిన గజ్వేల్ తహసీల్దార్.కారు కరీంనగర్ నుండి గజ్వేల్ కి వస్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం బాగా దెబ్బతిన్నది. ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ గజ్వేల్ తాసిల్దార్ శ్రవణ్ కుమార్. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని దర్యాప్తుని చేపట్టారు



## అసైన్ భూమి అప్పగించిన

# రైతులకు వంద గజాల ప్లాట్లు ఇవ్వాలి

- తహసీల్దార్‌కు రైతులు వినతి పత్రం అందజేత



**గుమ్మడిదల రూరల్, నవంబర్ 11 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని అసైన్ భూములు ప్రభుత్వానికి అప్పగించిన రైతులకు 100 గజాల ప్లాట్లు ఇస్తామని ఇంతవరకు ప్రభుత్వం ఇవ్వలేదని తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు గుమ్మడిదల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 109లో ఉన్న అసైన్ భూములను గత కొద్ది నెలల క్రితం రైతులు ప్రభుత్వానికి అప్పగించారు. అప్పగించే సమయంలో అధికారులు భూ పరిహారంతో పాటు ప్రతి కుటుంబానికి 100 గజాల ప్లాట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికీ ఆ ప్లాట్లు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ నేతృత్వంలో రైతులు గుమ్మడిదల తహసిల్దార్ పరమేశం కి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వం తక్షణమే హామీ ఇచ్చిన 100 గజాల ప్లాట్లను కేటాయించి రైతుల న్యాయమైన డిమాండును నెరవేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రముగ్ధులను చేసిన విద్యా షా 'రంగ్ సుఫియానా

- అలరిస్తున్న సంస్కృతి కార్యక్రమం




**పటాన్ చెరు, నవంబర్ 11, (సిరి న్యూస్) :** ప్రఖ్యాత భారతీయ గాయని, స్వరకర్త, రచయిత్రి విద్యా షా సూఫీ సంగీతం 'రంగ్ సుఫియానా' మంగళవారం హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)లో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. సంస్కృతి పేరిట కేఎస్ పీపీ నిర్వహిస్తున్న తొలి సాంస్కృతిక కార్యక్రమం ఇది. దక్షిణ భారత కుటుంబంలో జన్మించి, కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన విద్యాషా విభిన్న సంగీత సంప్రదాయాలను సమాన అభిరుచితో సాధన చేశారు. తుమ్రీ, దాద్రా లేదా సూఫీ అయినా దాని స్ఫూర్తి లో పూర్తిగా మునిగి పోయినప్పుడే నిజమైన సంగీతం ప్రారంభ మవుతుందని ఆమె నమ్ముతారు. 'సంగీతం హృదయాలను తాకుతుంది. ఆ భావోద్వేగ సంబంధం అన్నిరకాల సంగీతానికి సారాంశం' అని ఆమె తన ప్రదర్శన సమయంలో నిరూపించడ మే గాక, తన హృదయ పూర్వక ప్రదర్శనలు, సంభాషణల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. సారంగిపై కమల్ అహ్మద్, తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్, ప్యాడ్ లో మానస్ దాస్ గుప్తా తదితరులు విద్యా షాకు సహకారం అందించారు.

**కళాకారిణి గురించి :** న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ గాయని, స్వరకర్త విద్యా షా, ఉత్తర భారత శాస్త్రీయ సంప్రదాయాలలో విద్వాంసులు శుభ ముద్గల్, ముజాహిద్ హుస్సేన్ ఖాన్, శాంతి హిరానంద్ ల వద్ద శిక్షణ పొందే ముందు కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకున్నారు. ఆమె తాన్సేన్ సమరోహ్ (గ్వాలియర్), ది కెన్నెడీ సెంటర్ (వాషింగ్టన్ డీసీ), ది ఆసియా సొసైటీ (న్యూయార్క్), ది బోడే మ్యూజియం (బెర్లిన్) వంటి ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె చేపట్టిన ప్రాజెక్టు-'ఉమెన్ ఆన్ రికార్డ్'కు చార్లెస్ వాలెస్ అవార్డుతో పాటు, భారత ప్రభుత్వం నుంచి సీనియర్ ఫెలోషిప్ గ్రహీత అయిన విద్యా షా రచన గ్రామోఫోన్ యుగం నుంచి తొలి మహిళా ప్రదర్శన కారుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకుంది. భక్తి కవయిత్రుల పై ఆమె చేసిన పరిశోధన ఠాగూర్ స్కాలర్ షిప్ (2023)ను కూడా అందుకుంది. 'జల్సా: ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో' (తులిక బుక్స్) రచయిత్రి విద్యా షా. గోవా విశ్వవిద్యాలయంలో (2016-20) భారతీయ సంగీతం కోసం నానా షిర్గావ్కర్ చైర్ ప్రొఫెసర్ గా ఆమె పని చేశారు. 'మాంటో' చిత్రంలో 'బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే' పాటతో బాలీవుడ్ లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం, ఆమె భారతదేశ అస్పృశ్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి, ప్రోత్సహించడానికి అంకితమైన భూమా ట్రస్టుకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.





# క్రీడలతో ఆరోగ్యం

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 11 (సిరి న్యూస్) :** క్రీడలతో ఆరోగ్యం సాధ్యం అని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా నిర్మల జగ్గారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ముందుకు వెళ్ళాలి అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రాధాన్యం ఉంటుంది అన్నారు.విద్యార్థులు ఫోన్ కు దూరంగా ఉండడం వల్ల చదువు పై శ్రద్ధ పెరుగుతుంది అన్నారు. విద్యార్థులు చదువుకు క్రీడాలకు సమానమైన ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ, తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, చింతల సాయి కుమార్, భాను ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.